ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.03.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఈరోజు హర్యానా రాష్ట్రంలో పంచకులలో గల తవ్ దేవిలాల్ మైదానంలో దేశవ్యాప్తంగా జల శక్తి అభియాన్ క్యాచ్ ది రైన్ 2025 ప్రచారాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ప్రారంభించారు.
2. చట్ట సభల నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో డీఎంకె పార్టీ ఆధ్వరంలో బీజేపి యేతర రాష్ట్రాల నాయకులతో మొదటి జేఏసి సమావేశం ఈ రోజు జరిగింది.
3. వస్తు సేవల పన్ను విచారణ జనరల్ డైరెక్టరేట్ సంస్థ DGGI విరుద్ధమైన, నిబంధనలకు అనుగుణంగా లేని అంతర్జాతీయ ఆన్ లైన్ మనీ గేమింగ్ సంస్థలకు సంబంధించిన 357 వెబ్సైట్లకు నిషేధించింది.
4. 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 18వ ఎడిషన్ కాసేపట్లో ప్రారంభం అవుతుంది. ఈ ప్రారంభ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది.

---------------------------

**JAL SHAKTI ABHIYAN PANCHKULA**

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఈరోజు హర్యానా రాష్ట్రంలోని పంచకులలో వద్ద గల తవ్ దేవిలాల్ మైదానంలో దేశవ్యాప్తంగా జల శక్తి అభియాన్  క్యాచ్ ది రైన్ 2025 ప్రచారాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ప్రారంభించారు. హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైని, హర్యానా నీటిపారుదల జల వనరుల శాఖ మంత్రి శృతి చౌదరితో పాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీటిపారుదల మంత్రిత్వ శాఖ, పర్యావరణ మంత్రిత్వ శాఖ , అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, హర్యానా ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రచారం ప్రారంభించారు.  వాతావరణ మార్పులు, పెరుగుతున్న నీటి సవాళ్లను పరిష్కరించే దిశగా నీటి సంరక్షణ, వర్షపు నీరు సేకరణలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. దేశవ్యాప్తంగా 148 జిల్లాలలో ఈ ప్రచారం చేపడుతున్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగం పై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రారంభించారు. కేంద్ర మంత్రి సి ఆర్ పాటిల్, హర్యానా ముఖ్యమంత్రితో కలిసి ముఖ్యమంత్రి జలశక్తి యోజన, నీటి వనరుల అట్లాస్ ను హర్యానాలో ఈ-లాంచింగ్ ద్వారా ప్రారంభించారు.

**NSD**

---------------------------

**DELIMITATION – JAC**

చట్ట సభల నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే పార్టీ ఆధ్వరంలో బీజేపి యేతర రాష్ట్రాల నాయకులతో మొదటి జేఏసి సమావేశం ఈ రోజు జరిగింది. రెండవ సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశం హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్టాలిన్ మాట్లాడుతూ... జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన చేస్తే పార్లమెంట్ లో రాష్ట్రాల ప్రాతినిథ్యం తగ్గుతుందని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.

**NSD**

-------------------------

**CM**

నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని దక్షిణాది రాష్ట్రాలు సంయుక్తంగా ఎదుర్కోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చట్ట పరమైన నియోజకవర్గాల పునర్ విభజన పై మొదటి సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... దక్షిణాది రాష్ట్రాలు వేగంగా ఆర్థికాభివృద్ధి, జీడీపీ పెరుగుదల, తలసరి ఆదాయం పెరుగుదల, ఉపాధి కల్పన, మెరుగైన మౌలిక సదుపాయల అభివృద్ధి, సుపరిపాలన, సామాజిక సంక్షేమాన్ని సాధించాయని పేర్కొన్నారు.

**-----------బైట్ రేవంత్ రెడ్డి -----------**

డీలిమిటేషన్ ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించలేవని, ఇది రాష్ట్రాలకు రాజకీయ పరిమితిని విధిస్తుందని, రాష్ట్రాల మధ్య అసమానతలకు దారితీస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు.

**PN**

----------------------

**ADD DELIMITATION**

దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి. రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తుకు ముప్పు కలిగిస్తుందని, దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సహకారం పరిపాలన విజయాలు, ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తుందని రామారావు వ్యాఖ్యానించారు .

**PN**

---------------------------

**BANDI**

తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ ఎదుర్కొంటున్న మధ్యం కుంభకోణం ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజనపై సమావేశం నిర్వహించారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఈ రోజు విలేకరలతో బండి సంజయ్ మాట్లాడుతూ.... డీలిమిటేషన్ కు ఇంకా నియమ నిబంధనలు పెట్టలేదని, దక్షిణాది రాష్ట్రాల్లో స్థానాల సంఖ్య తగ్గించబోమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇప్పటికే స్పష్టం చేశారని అన్నారు.

**PTC**

-------------------------

**PUNJAB ISRO**

మన దేశం నుంచి ఒకరిని చంద్రుని పైకి పంపించి తిరిగి సురక్షితంగా భూమిపైకి తీసుకు వచ్చే లక్ష్యంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) పని చేస్తోందని ఇస్రో ఛైర్మన్ dr. V. నారాయణన్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ విషయం పై తమకు మార్గదర్శకాలను ఇచ్చారని, 2040 సంవత్సరానికి కల్లా తాము ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన పేర్కొన్నారు. 2030 సంవత్సరానికి కల్లా భారతదేశానికి సొంత అంతరిక్ష కేంద్రం ఉంటుందని తెలిపారు.

**-------------బైట్ నారాయణన్ ----------**

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**-------------------------**

**DGGI**

వస్తు సేవల పన్ను విచారణ జనరల్ డైరెక్టరేట్ సంస్థ DGGI విరుద్ధమైన, నిబంధనలకు అనుగుణంగా లేని అంతర్జాతీయ ఆన్ లైన్ మనీ గేమింగ్ సంస్థలకు సంబంధించిన 357 వెబ్సైట్లకు నిషేధించింది. ఈ సంస్థలు జీఎస్టీని కట్టకుండా తప్పించుకోవడం కోసం కంపెనీ నమోదును చేయకపోవడం, పన్ను నిబంధనలను అతిక్రమించటం వంటి చర్యలకు పాల్పడుతోందని ఆర్థిక మంత్రిత్వ శాఖ

తెలియజేసింది.  మనీ యాప్ లలో పాల్గొనే వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్న సుమారు 2000 బ్యాంక్ అకౌంట్లను డిజిజిఐ రద్దు చేసింది.

**NSD**

---------------------------

**సూర్యాపేట**

బెట్టింగ్ ఆప్స్ ప్రమోషన్ కేసులో తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన యూట్యూబర్ బయ్య సన్నీ యాదవ్ పై లుకౌట్ నోటీసులు జారీచేశారు. సన్నీ యాదవ్ విదేశాలకు పారిపోయిన నేపథ్యంలో అతనిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. భారతదేశంలోకి అడుగుపెట్టిన వెంటనే అతన్ని అరెస్టు చేస్తామని సూర్యాపేట డిఎస్పి రవి తెలిపారు.

**------------- Byte.... రవి, DSP ----------**

**Suryapet/PTC**

-----------------------

**EARTH HOUR**

అతి పెద్ద పర్యావరణ ఉద్యమం ఎర్త్ అవర్ లో ఈరోజు రాత్రి భారతదేశం పాల్గొంటుంది. ప్రపంచ నీటి దినోత్సవం కూడా ఈరోజే కావడంతో ఈ రెండు సందర్భాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.   ఎర్త్ అవర్  సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఈ రాత్రి 8:30 నుంచి 9:30 వరకు  అవసరంలేని విద్యుత్ దీపాలు ఆర్పి వేసి పర్యావరణ సంరక్షణలో  వారి నిబద్ధతను తెలుపుతారు. ఈ ఎర్త్

అవర్ కార్యక్రమంలో భారత దేశంలోని స్మారక చిహ్నాలు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు, వ్యాపార సంస్థలు, వివిధ సంఘాలు పాల్గొంటాయి.

**NSD**

---------------------------

## IPL 2025

2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 18వ ఎడిషన్ కాసేపట్లో ప్రారంభం అవుతుంది. ఈ ప్రారంభ మ్యాచ్‌లో, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ ఈ సాయంత్రం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత ప్రామాణిక కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**IPL UPDATE**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా రేపు మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఉప్పల్ మైదానంలో జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ జట్టుతో తలపడుతుంది. మ్యాచ్ నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**Desk**

---------------------

**KHELO INDIA PAARA GAMES**

న్యూ ఢిల్లీ లో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025 లో మూడవ రోజు క్రీడాకారుల మధ్య గట్టి పోటీ నెలకొంది. దేశ వ్యాప్తంగా క్రీడాకారులు తమ నైపుణాలను ప్రదర్శిస్తున్నారు. మహిళల జావెలిన్ త్రో f 33/ f 34 విభాగంలో భాగ్యశ్రీ బంగారు పతకాన్ని సాధించగా, దీపికా రాణి రజిత పతకాన్ని, అక్షయ కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల డిస్కస్ త్రో ఎఫ్ 56 విభాగంలో బర్భద్ర సింగ్ బంగారు పతకాన్ని సాధించగా, ఆదేశ్ భతి రజిత పతకాన్ని రామానుజ్ కుమార్ కాంశ్య పతకాన్ని సాధించారు.

**NSD**

---------------------------

**WEATHER**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ,జనగాం జిల్లాల్లో ఈరోజు, రేపు ఈదురుగాలులతో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతోకూడి వర్షం కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

**PN**

---------------------------

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**VISHNU :: JATIN DP-I 22.03.2025**

**JAL SHAKTI ABHIYAN - PANCHKULA**

On World Water Day today, Union Jal Shakti Minister C.R. Patil launched the country-wide Jal Shakti Abhiyan: Catch the Rain - 2025 from Tau Devi Lal Stadium of Panchkula in Haryana. Haryana Chief Minister Nayab Singh Saini, Haryana Irrigation and Water Resources Minister Shruti Chaudhary and several eminent dignitaries were present on the occasion.

The campaign has been launched in collaboration with the Ministry of Jal Shakti, Ministry of Environment, Forest and Climate Change and Government of Haryana. The campaign underlines the importance of water conservation, rainwater harvesting and groundwater recharge in the wake of climate change and increasing water challenges. The initiative is focusing on 148 districts across the country.

Union Jal Shakti Minister along with the Chief Minister of Haryana and Irrigation and Water Resources Minister inaugurated a painting and sculpture exhibition showcasing artistic expressions on water conservation. The Union Minister alongwith Haryana Chief Minister also e-launched the 'Mukhyamantri Jal Sanchay Yojana' and Water Resources Atlas for Haryana. Innovative water management projects including community sanitation complex, liquid waste management system, Gobar Dhan project and a solid waste management shed were also unveiled in Haryana. Mr. Patil also launched 'Jal-Jungle-Jan: Ek Prakritik Bandhan Abhiyan', which strengthens the ecological relationship between rivers, springs and forests. On this occasion, progressive farmers, women, water user associations, industries and NGOs were honoured with awards for their outstanding contribution in water conservation.

**<><><>Ashwani Kumar Sharma, Chandigar/MAIL/1315 HRS**

**VISHNU DP-I**

**VISHNU :: LAXMI DP-I 22.03.2025**

**REV. DELIMITATION - JAC MEETING**

The first Joint Action Committee meeting on fair delimitation began at Chennai this morning. Tamilnadu Chief Minister M.K. Stalin presided over the meeting. Tamilnadu Chief Minister M.K.Stalin said that the second Joint Action Committee on Fair Delimitation will be held at Hyderabad.

Addressing the meeting, Mr. Stalin said that the delimitation based on the population will reduce the seats of representation at the Parliament which is against the values of democracy. He said that delimitation can be done provided it was fair and after consultations.

Karnataka Deputy Chief Minister D.K. Shivakumar opposed delimitation on the basis of the latest census rath

**Joy/Chennai/MAIL/1206 HRS**

**KGS:MS EP-II 22.03.2025**

**KHELO INDIA PARA GAMES**

The third day of the Khelo India Para Games 2025 has been witnessing intense competition and inspiring performances at Jawaharlal Nehru Stadium, New Delhi. Athletes from across the country continue to showcase their skill and determination, making the event a grand celebration of para sports.

In the women's javelin throw F33/F34 category, Bhagyashri Madh Jadhav secured the gold medal, while Dipika Rani claimed silver, and Akshaya won bronze.

In the men's discus throw F56 category, Birbhadra Singh clinched the gold, followed by Adesh Bhati with silver and Ramanuj Kumar with bronze.

In the men's shot put F11 category, Monu Ghangas emerged victorious with a gold medal, while Praveen Sharma took silver, and Sagar secured bronze.

In the women's long jump T20 category, Bhuvi Agarwal won gold, with Nithya claiming silver and Pooja securing the bronze medal.

In the overall medal tally till this evening, Haryana leads with nine gold medals followed by Tamil Nadu in second place with nine gold medals. Uttar Pradesh stands third with six gold medals.

**<><><>ABHISHEK KAPIL/MAIL/1639 HRS**

**KGS:MS EP-I 22.03.2025**

**PUNJAB - ISRO**

Chairman of Indian Space Research Organisation (ISRO), Dr. V. Narayanan has said that the organization is working on a mission to take an Indian on Moon and bring him back safely.

He said that the Prime Minister Sh. Narendra Modi has given the guidelines to work on this mission and the ISRO will accomplish this task by 2040. He said that India will have its own space station by 2030. Speaking about the humble but inspiring journey of the Indian Space Programme, he said today it has many firsts to its credit including being the only space organization to successfully complete Mars Orbit Mission in its first attempt and that too by using a single rocket.

**(S/B- ISRO CHIEF 2)**

**<><>RAJESH BALI/JALANDHAR/MAIL/1604 HRS**

**KGS EP-I**
**22.03.2025**

**DGGI - ONLINE MONEY GAMING**

Directorate General of Goods and Services Tax Intelligence (DGGI) has blocked 357 websites of illegal or non-compliant offshore online money gaming entities. DGGI has intensified its enforcement actions against offshore online gaming entities. The online money gaming industry comprises both domestic and foreign operators. Around 700 offshore entities involved in the supply of online money gaming, betting or gambling are under DGGI's scanner. Finance Ministry said in a statement that it has noticed that these entities are evading GST by failing to register, concealing taxable pay-ins, and bypassing tax obligations.

In a recent operation, DGGI targeted and blocked bank accounts that were being used to collect money from participants, attaching nearly two thousand bank accounts and four crore rupees. In another action, 392 bank accounts linked to UPI IDs found on websites of some of these offshore entities have been put on debit freeze. A sum

totalling 122.05 crore rupees has been provisionally attached in these accounts.

DGGI has so far blocked 166 mule accounts linked with Online Money Gaming Platforms from outside India. Three persons have been arrested till now and investigation against more such individuals is under progress. Government has advised public to remain cautious and not engage with offshore online money gaming platforms as it may jeopardise their personal finances.

**<><>Suparna/1556 hrs**

**KGS** **EP-I**
**22.03.2025**

**EARTH HOUR (FOR PARIKRAMA)**

India will join the world's largest grassroots environmental movement, Earth Hour, today, with a special focus on water conservation. This year's event holds even greater significance as it coincides with World Water Day, encouraging millions across the country to take action for the planet. More from our correspondent.

**(V/C- BHANU)**

**Earth Hour, the world's biggest global lights-off event, is observed annually in March from 8:30 PM to 9:30 PM. During this hour, people across the globe switch off all non-essential lights, symbolizing their commitment to environmental conservation and climate action. In India, iconic landmarks, monuments, public and private institutions, businesses, and communities take part in the Switch Off event in perfect unison, demonstrating their commitment to environmental conservation and sustainability. This year's Earth Hour theme- Be Water Wise, highlights the urgent need for water conservation and sustainable practices. Earth Hour was first launched in Sydney, Australia, in 2007 by the World Wide Fund for Nature (WWF) in collaboration with The Sydney Morning Herald. The idea was simple: switch off the lights for one hour to make a statement about climate change. For Parikrama, Bhanu Pratap Singh, Akashvani News, Delhi.**

**BHANU/1541**

ADD DELIMITATION: BRS working president KT Rama Rao expressed serious concerns over potential fallout of ongoing delimitation process in South India. Speaking at the Conference, Rama Rao termed the move a threat to future of Southern States and warned that current policy risks undermining their economic contributions, governance achievements, and democratic representation. 05 PN

**BANDI :**

The meeting on delimitation of Lok Sabha constituencies was an attempt by the ruling DMK in Tamil Nadu to divert people's attention from the allegations of a "liquor scam" it is facing, Union Minister Bandi Sanjay Kumar told newsmen today in Karimnagar district, that Union Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh have already stated that the modalities of delimitation have not yet been finalised and that there won't be any decline in the number of seats in the South. He alleged that all parties who participated in the Chennai conclave were corrupt and involved in scams and the meeting was like a "gang of thieves coming together".

**CM :**

Chief Minister Revanth Reddy called on unity of South Indian States to fight jointly the delimitation issue. Addressing the gathering at the first Joint Action Committee meeting on fair delimitation, Revanth Reddy said BJP is implementing a policy of 'demographic penalty'.South Indian States achieved fastest economic growth, bigger GDP, higher per capita income, jobs creation, best infrastructure

development, better governance and best Social welfare. He said South Indian States cannot accept this proposed delimitation because it will “politically limit” the States. He asked Southern States representatives to stop BJP from implementing any unfair delimitation and urged the Prime Minister Narendra Modi must also do the same. He asked Prime Minister not to increase Lok Sabha seats numbers but conduct delimitation within the States. 11 T:27 PN